



# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 24 ఫిబ్రవరి 2026 పేజీలు : 04





# నమో: నరసింహా..

- ఈ నెల 27 నుంచి అంకురార్పనణతో పక్షం రోజులపాటు బ్రహ్మోత్సవాలు
- కళ్యాణోత్సవం, బ్రహ్మగరుఢ సేవ, మోహినీ ఉత్సవం, బ్రహ్మరథోత్సవం, తీర్థవాది ప్రత్యేకం

**కదిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 27న అంకురార్పణతో ప్రారంభం కానున్నాయి. ఏటా పాల్గున మాసంలో పక్షం రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు సాక్షాత్తు బ్రహ్మదేవుడు ముందుండి నడిపిస్తాడని భక్తుల విశ్వాసం. అందుకే వీటిని బ్రహ్మోత్సవాలు అని పిలుస్తారు. ఈ సంవత్సరం వికారి నామ సంవత్సరంలో పాల్గొన శుద్ద నవమి అంటే ఈ నెల 27వ తేదిన ప్రారంభమై ఈ వేడుకలు పాల్గున నవమి మార్చి 13వ తేదిన ముగుస్తాయి. పక్షం రోజులు శ్రీవారు రోజుకు ఒక అవతారంలో దర్శనమిచ్చి భక్తులకు కనువిందు చేస్తారు. ఒక్కో ఉత్సవానికి ఒక్కో ప్రత్యేకత దేశంలోనే నవనరసింహక్షేత్రాల్లో ఒక్కటైన కదిరి లక్ష్మినరసింహస్వామి ఆలయం ఎంతో ప్రత్యేకత కలిగి ఉంది. భక్త ప్రహ్లాదునితో కలిసి ఉన్న ప్రసన్న లక్ష్మినరసింహస్వామిని కదిరిలో మాత్రమే చూడగలము.


### ప్రత్యేకత కలిగిన నరసింహుడి మూల విరాట్ :



నరసింహ క్షేత్రాల్లో భిన్నంగా కదిరిలో స్వయం బుగా వెలిసిన శ్రీవారు ప్రహ్లాద సమేతుడై గర్భాలయంలో కొలువు తీరారు. అష్టబుజుడైన నరసింహుడు దుష్ట రాక్షసుడైన హిరణ్య కష్యపుడిని తన తొడలపై పనుకోబెట్టుకుని రెండు హస్తాలతో అతని శిరస్సును, పాదములను అదిమి బెట్టి, మరో రెండు హస్త్రాలతో వజ్ర వీక్షణములగు గోళ్లతో పక్ష స్థలమును ఛేదిస్తుండగా, మిగిలిన నాలుగు హస్తాల్లో శంకు, చక్ర, చేద్యా, ఖడ్గములను ధరించి ప్రహ్లాద సమేతంగా దర్శనమిస్తారు. శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు శ్రీవారి గర్భాలయానికి ఎడమభాగాన మరో ఆలయంలో కొలువు తీరి భక్తులకు దర్శనమిస్తారు. నిత్యం అభిషేకం అనంతరం శ్రీవారి పక్ష స్థలం నుంచి స్వేద బిందువులు ఉద్భవించడం ఇక్కడి మరో ప్రత్యేకత.

### ఖాద్రి అంటే....

శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో ఒక్కటైన నరసింహుడు వెలసిన కదిరి పట్టణ పూర్వనామం, ఖాద్రి పురం ఖా అంటే విష్ణు పాదమని, ద్రి అంటే కొండ అని అర్థం. నరసింహుడు



ఈ ప్రాంతంలోపాదం మోపి నందున ఖాద్రి అన్న పేరు వచ్చిందన్నది చరిత్ర కారుల నమ్మకం. ఇదే కాక మరో పురాన గాథ ప్రచారంలో ఉంది. ఖాదిర అనే మరో పేరుగల చంద్ర వృక్షం నుంచి నరసింహుడు ఉద్భవించి నందుకే ఈ క్షేత్రానికి ఖాద్రి అన్న పేరు వచ్చింది. కృత యుగంలో ఉద్భవించిన లక్ష్మి నరసింహుడి కోసం పట్నం పాలేగాళ్లు 10వ శతాబ్దానికి ముందే ఆలయాన్ని నిర్మించినట్లు ఆనవాల్లు ఉన్నాయి. ప్రస్తుతం నరసింహుడు ఆలయం ఉన్న చోట 10వ శతాబ్ద మధ్య కాలంలో పశ్చిమ చాళుక్య రాజ వంశీయులు దుర్గా దేవి ఆలయాన్ని నిర్మించారు. 1245లో హరిహర రాయలు, బుక్కరాయల న రసింహుడి సాల గ్రామాలను అచ్చుత రాయలు, అష్టబుజుడైన నృసింహుడి మూల విరాట్ ఉత్సవ మూర్తులను దుర్గా దేవి ఆలయంలో ప్రతిష్టించడంతో లక్ష్మినరసింహక్షేత్రంగా పేరు వచ్చింది. భృగతీర్థంలో మునిగి ఉన్న ఉత్సవ మూర్తులను వసంత రుతువులు వెలికి తీసి ప్రతిష్టించడం వల్ల శ్రీవారిని వసంత వల్లబుడని పిలుస్తారు. మహాభక్తులైన 12 మంది హస్వర్‌రంగ మండపాన్ని కొక్కంటి పాలేగాళ్లు పడమర గోపురాన్ని తాడిపత్రి పాలేగాళ్లు కొటాయి మండపాన్ని నిర్మించారు.

### కదిరి మల్లెలు..దవనం ప్రత్యేకత :

కదిరి మల్లెల గుబిలింపునకు దేశంలోనే పేరుంది. ఇక్కడి మల్లెలు వెదజల్లినంతగా ఏ ప్రాంత మల్లెలు సువాసనలు ఇవ్వలేవన్న పేరుంది. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సమయంలో విరబూసే మల్లెలు మరింత సువాసనలు వస్తాయి. ఇక ఈ ప్రాంతంలో మాత్రమే కనిపించే దవ్వనం, మరువం, సౌరభాలు ఖాద్రీషునికి ఎంతో ప్రీతిపాత్ర.బ్రహ్మరథంలో ఊరేగే శ్రీవారికి దవ్వనాన్ని మొక్కుబడిగా సమర్పిస్తారు.

### అంకురార్పణతో ప్రారంభమై.. తీర్థ వాదితో ముగింపు

15 రోజులపాటు కొనసాగే బ్రహ్మోత్సవాలు అంకురార్పణతో ప్రారంభమై తీర్థ వాద్బితో ముగుస్తాయి. కళ్యాణోత్సవం నాటి నుంచి ప్రతి రోజు ఓ ప్రత్యేక అవతారుడై తిరువీధుల్లో భక్తులకు దర్శనం ఇస్తాడు. ఏడాదిలో అన్ని రోజులు ఆలయంలో మాత్రమే దర్శనమిచ్చే శ్రీవారు, భక్తుల చెంతకు వెళ్లి దర్శనం ఇవ్వడం, బ్రహ్మోత్సవాల్లో మరో ప్రత్యేకత. ఈ నెల 27న అంకురార్పణ, 28న శ్రీవారి కళ్యాణోత్సవం, 1న హంస వాహనం, 2న సింహవాహనం, 3న హనుమంతవాహనం, 4న బ్రహ్మగరుఢ సేవ, 5న శేష వాహనం, 6న పగులు సూర్య ప్రభ, రాత్రి చంద్రప్రభ, 7న మోహినోత్సవం, 8న ప్రజా గరుఢసేవ, 9న గజవాహనం, 10న బ్రహ్మరతోత్సవం, 11న అలుకోత్సవం, హస్వవాహనం, 12న తీర్థవాదితో, 13న పుష్పయాగోత్సవం, 29న వసంతోత్సవం. ప్రతి రోజు ఒక ఉత్సవంలో భక్తులకు కన్నుల పండుగ చేయనున్నాయి.

### చూడదగ్గ ప్రదేశాలు :

ఖాద్రి లక్ష్మినరసింహుని దర్శించుకున్న అనంతరం భక్తులు దర్శించుకోవాల్సిన క్షేత్రాలు ఈ ప్రాంతంలో ఎక్కువ ఉన్నాయి. కదిరి, రాయచోటి మార్గంలో గాండ్లపెంట మార్గంలో కటారుపల్లిలో యోగి వేమన ఆలయం, అలాగే గిన్నిస్‌రికారు ్డకు ఎక్కిన తిమ్మమ్మ మర్రిమానులు ఇదే మార్గంలో ఉంది. కదిరి, హిందూపురం రహదారిలో పాలబావి కలదు. ఎంత కరువు వచ్చినా వర్షాలు లేకపోయినా ఈ బావిలో నీరు ఎండిపోకపోవడం, మండు టెండలో సైతం నీరు పారుతుండటమే దీని ప్రత్యేకత.

### కోనేటి స్నానం పాప విమోచనం :

ఆలయానికి పడమర భాగాన అర్జున నది ఒడ్డున భృగతీర్థం వెలిసి ఉంది. అక్కడ బృగ మహర్షి తపస్సు చేసి శ్రీవారిని స్మరించుకున్నారు. ఈ మహర్షి కోరిక మేరకు శ్రీవారు స్వయంగా శ్రీదేవి, భూదేవి సమేత ఉత్సవ విగ్రహాలు అందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ ఉత్సవ విగ్రహాలే ఇప్పటికీ కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో తిరువీధుల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నాయి. తొలుత బృహతీర్థంలో స్నానం చేసి శ్రీవారిని దర్శించుకుంటే సర్వ పాపాలు హరిస్తాయని భక్తుల నమ్మకం.

### బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తాం : ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల



27 నుంచి 15 రోజులపాటు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాక కర్ణాటక, తమిళనాడు నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి దేవుని దర్శనభాగ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. కదిరి నియోజకవర్గంలో ఇప్పటికే యోగి వేమన ఉత్సవాలు, తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని, అంతే రెట్టింపు స్థాయిలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను కూడా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్ష్మినరసింహస్వామి ఆలయ ఆదాయం భారీగా పెరిగిందని, రూ.80 లక్షలు ఉన్న ఆదాయాన్ని టిడిపి ప్రభుత్వ పాలనలో రూ.10 కోట్ల వరకు ఆదాయాన్ని పెంచామన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో ఆలయ ఆదాయాన్ని పెంచడంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కదిరి నియోజకవర్గాన్ని పర్యటన హబ్‌గా అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.






## ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

- మొదటిరోజు 772 మంది గైరహాజరు - పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ




పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 64 పరీక్ష కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహించారు. మొదటిరోజు పరీక్షలు కావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. అరగంట ముందుగానే పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను పోలీసులు, సిబ్బంది తనిఖీలు చేసి పంపించారు. ఈ పరీక్షలకు (జనరల్ విద్యార్థులు) 22,848 గాను 22,213 మంది హాజరు కాగా మిగిలిన 632 మంది గైర్హాజర్ కావడం జరిగింది. ఒకేషనల్ విద్యార్థులు 2,306 గాను 2,166 మంది హాజరు కాగా అందులో 140 మంది గైర్హాజర్ కావడం జరిగింది.

### సీసీ కెమెరాలు ద్వారా పరివేక్షణ :

ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాల్లో అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను సీసీ కెమెరాల ద్వారా జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, ఇంటర్మీడియట్ బోర్డ్ రాష్ట్ర కార్యాలయం లో కూడా పర్యవేక్షణ చేశారు.

### గట్టి పోలీసు బందోబస్తు :

జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో చుట్టుపక్కల జిరాక్స్ సెంటర్లను కూడా మూసి వేయించారు. అదేవిధంగా విద్యార్థులకు బెంచీలు ఏర్పాటు చేశారు. లైట్లు, ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేశారు. త్రాగనీరుతో పాటు మరుగుదొడ్ల సౌకర్యాలు కూడా కల్పించారు.

### స్క్వాడ్ బృందాలు తనిఖీలు

జిల్లా పరీక్షల కన్వీనర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి మూడు, జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి యస్.వి.యస్. గురవయ్య శెట్టి ఆరు, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు నాలుగు, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు ఎనిమిది పరీక్షా కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 12 పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేసి మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకున్నారు.

### పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ :

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా కేంద్రంలోని కోర్ట్ రోడ్డులో వున్న శ్రీ సత్యసాయి ఆర్ట్స్ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్స్ కాలేజీ లో పరీక్షల నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.

### పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పీ :

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ సోమవారం అనంతపురంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ విధానాలను సమీక్షించారు. పరీక్ష కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, ప్రశ్నాపత్రాల భద్రపరిచే విధానం, హాల్ సూపరింటెండెంట్లు మరియు ఇన్విజిలేటర్ల విధులు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. అలాగే పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు, అనవసరంగా గుంపులు గూడకుండా చర్యలు, ఫోటోకాపీ సెంటర్లు మరియు జిరాక్స్ దుకాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## మొండిగోడలకే పరిమితమైన అంగన్‌వాడి భవన నిర్మాణాలు



నిమ్మలకుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు విద్య అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్త



నిమ్మలకుంట గ్రామంలో అసంపూర్తింగా నిలిచిపోయిన అంగన్వాడి భవనం



యర్రగుంటపల్లి గ్రామంలో పిల్లర్ దశలోనే ఆగిన అంగన్వాడి భవనం



యర్రగుంటపల్లిలో అధ్వానంగా ఉన్న అద్దె భవనం ముందు పిల్లలకు విద్య అందిస్తున్న ఆయా

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ధర్మవరం మండల పరిధిలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో చిన్న పిల్లల వసతి సౌకర్యాల కోసం లక్షల రూపాయల నిధులను మంజూరు చేసి పక్కా భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా గత ప్రభుత్వం నిర్మాణాల కోసం నిధులు వెచ్చించగా అంగన్వాడి పక్కా భవనాల నిర్మాణం కేవలం మొండి గోడలకే పరిమితమైనట్లుగా సర్వత్ర విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి.

చిన్నపిల్లలకు మౌలిక వసతులు అందుతాయని ఎంతో సంబరపడ్డ గ్రామీణులకు కాంట్రాక్టర్ల పుణ్యమా అని నిధులు మొత్తం స్వాహా అయినట్లుగా ఆరోపణలు లేకపోలేదు . లక్షలాది రూపాయలతో నిర్మాణలు చేపట్టినప్పటికీ భవనాలు పూర్తి చేయకుండా కాంట్రాక్టర్లు కేవలం గోడలు మాత్రమే కట్టి అసంపూర్ణంగా నిర్మాణాలను చేసి గాలికి వదిలిపెట్టినట్లుగా తెలుస్తోంది. మరికొన్ని కేంద్రాల లో కేవలం పిల్లర్లు మాత్రమే వేసి కడ్డీలు వరకు కట్టివదిలి వేసినట్టుగా తెలిసింది. నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్లు అంగన్వాడి భావన నిర్మాణపు పనులలో జాప్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని పలువులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పనులు సకాలంలోపూర్తి చేసి అంగన్వాడి భవనాలు గ్రామీణులకు అందుబాటులోకి తేవాల్సిన కాంట్రాక్టర్ల పై ఉన్నతాధికారులు ఎందుకు కొరడాఝుళి పించకపోవడం కోసమేరుపుగా నిలుస్తోంది. ప్రజాధనం దుర్వినియోగం అవుతున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని పలువురు గ్రామస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటివరకు పలు గ్రామాలలో అంగన్వాడి భవన నిర్మాణ పనులు మొండి గోడలు మాత్రమే దర్శనం ఇవ్వడం పట్ల పలువురు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా అంగనవాడి భవన నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయలేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

నిమ్మలకుంట గ్రామంలో అంగన్వాడి కేంద్రం నందు 6 మంది చిన్నారులు ఉన్నారు. పాఠశాల ప్రాంగణంలో అంగనవాడి కేంద్రాన్ని గత ప్రభుత్వం నిర్మాణం చేశారు. ప్రస్తుతం సగంలో పని ఆగిపోవడం వల్ల విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ నిర్వహణ చేస్తున్నారు. అదేవిధంగా ఆర్ ఎర్రగుంటపల్లి అంగన్వాడి కేంద్రం పిల్లర్ల వరకు నిర్మాణం చేశారు. ఇక పనులు ముందుకు సాగడం లేదు. దీంతో ఆ గ్రామములో ఉన్న అంగనవాడి ఆయా పదిమందికి పైగా ఉన్న పిల్లలను అద్దె భవనంలో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇదే పరిస్థితి బుడ్డారెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రం పనితీరు కూడా ఇలాగే ఉంది. పరిశుభ్రమైన ప్రాంతాలలో చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన అందించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శిశు సంక్షేమ శాఖకు కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచడం వంటగది పరిశుభ్రత పిల్లలకు చేతులు కడుక్కోవడం అలవాటు చేయించడం చెత్తను సక్రమంగా తొలగించడం నియమిత శుభ్రత తనిఖీలు చిన్నారుల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత అత్యంత అవసరం. కానీ క్షేత్రస్థాయిలో పనుల్లో కార్యరూపం దాల్చడం లేదు. ఆజమాయిషి చేయాల్సిన పాలకులు వాటిపై కన్నెత్తి కూడా చూడకపోవడం పై పలువురు పెదవి విరుస్తున్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన కేంద్ర ప్రభుత్వ జెఎస్



ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న దృశ్యం




కేంద్ర ప్రభుత్వ జెఎస్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

లేపాక్షి వీరభద్రస్వామి ఆలయాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా పిఎం స్కూల్ పరిశీలకులు కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి సచితానందప్రసాద్ సోమవారం సందర్శించారు. ఆయనకు కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చరిత్ర తెలుసుకున్నారు. ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం నాటి మండపంలోని శిల్పాలు, చిత్రాల చరిత్రను తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గాదేవి వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఈఓ నరసింహమూర్తిలు ఆయనను ఆలయం మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

## నేడు కన్నుల పండుగలా శ్రీ కనకదుర్గమ్మ సిడి బండి మహారథోత్సవం

- శ్రీ కనకదుర్గమ్మకు బంగారు ఆభరణాల అలంకరణ - భక్తులకు విస్తృత ఏర్పాట్లు






దుర్గమ్మను దర్శించుకుంటున్న భక్తులు

**బళ్లారి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

బళ్లారి నగర ఆరాధ్య దైవమైన శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో నేడు సిడి బండి మహారథోత్సవం భక్తుల నడుమ ఘనంగా జరుగుతోంది.ఈ సందర్భంగా అమ్మవారికి మూడు రోజుల పాటు బంగారు ఆభరణాలతో విశేష అలంకరణతో పాటు ధార్మిక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో టి.సెల్వమణి తెలిపారు.ఉదయం నుంచే అభిషేకం,అలంకరణ, అర్చనలు,మహామంగళహారతి,భక్తులకు దర్శనం,ప్రసాద పంపిణీ,మజ్జిగ పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం సాయంత్రం లక్షలాది మంది భక్తుల సమక్షంలో సిడి బండి మహారథోత్సవాన్ని ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు నిర్వహిస్తూ వైభవంగా జరుపుకుంటున్నారు.గత సంవత్సరాల మాదిరిగానే సిడి బండికి దిష్టిబొమ్మను ఏర్పాటు చేసి,మూడు జతల ఎద్దులతో బండిని ఆలయం చుట్టూ ప్రదర్శనగా తీసుకువచ్చి,అనంతరం ఆలయం ముందు నిలిపే కార్యక్రమం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, తెలంగాణ,మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. నవరాత్రులు,విజయదశమి, వరలక్ష్మి వ్రతం వంటి పర్వదినాల్లో నిర్వహించే ఈ మహోత్సవం సందర్భంగా అమ్మవారికి బంగారు ఆభరణాలతో ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహిస్తున్నారు.రథోత్సవం సందర్భంగా వివిధ సంఘాలు,సేవా సంస్థలు, స్థానిక భక్తులు పానకం, మజ్జిగ,ప్రసాదం పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఆలయంలో రోజంతా ప్రత్యేక పూజలు,హోమాలు,అలంకరణ కార్యక్రమాలు జరుగుతాయి.సాయంత్రం 5.30 గంటలకు సిడిబండి రథోత్సవం వైభవంగా ప్రారంభమవుతుంది.రాత్రి 10.00 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.నగరం మరియు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి దర్శనం చేసుకోవాలని ఆలయ ఈఓ విజ్ఞప్తి చేశారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి,తాగునీరు, ప్రసాద వితరణ వంటి సదుపాయాలు కల్పించారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసి భద్రతా చర్యలు చేపటారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిషనర్ నాగేంద్ర ప్రసాద్,బళ్లారి సబ్‌డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ రాజేష్ హెచ్.డి,ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హెచ్. సవిత తదితర అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం




**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక , రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు కేశవనాయుడు, ఏబీవీఎస్పి శ్రీనివాస్, వసంతబాబు, ఎస్డీసిలు రామ్మోహన్, పద్మావతి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్జీదారులతో జిల్లా కలెక్టర్ సావధానంగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షిణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులోభాగంగా ప్రజల నుంచి 696 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారం అత్యంత నాణ్యతగా ఉండాలని ఆదేశించారు.

ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలకు పరిష్కారం చూపించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహిం చరాదన్నారు. పెండింగ్ దరఖాస్తులు, అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, అర్జీదా రుడు సంతృప్తి చెందేలా వారితో మాట్లాడి అర్జీలను నాణ్యతగా పరిష్క రించాల న్నారు. అర్జీలను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణం గా పరిశీలించి పారదర్శ కంగా విచారణ చేసి పరిష్కరి ంచేందుకు తగిన చర్య లు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి మల్లికా ర్జున, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిపిఓ నాగరాజునాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, డ్వామా పిడి సలీమ్ భాష, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి రవి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిసిఓ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, మైన్స్ డిడి ఆదినారాయణ, ఎల్డిఎం నరేష్ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసం తలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి సార్.. గ్రామస్తుల వేడుకోలు

బెలుగుప్ప, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండలం శీర్పి గ్రామంలో బోయ కాలనీ దగ్గర వికలాంగులు దాదాపు 40 సంవత్సరాలుగా ఉంటున్నారు. ఇంటి వెనకాల ఉన్న పొలంను ఈమధ్య కొన్న వారు దౌర్జన్యంగా వికలాంగుల ఇంటి వెనకాల ఉన్న పెరటి తోటలను, చెట్లను ఎటువంటి నోటీసు ఇవ్వకుండా తీసివేయడమే కాకుండా, ఇంటికి ఆనించి ఫెన్సింగ్ వేస్తామని ప్రత్యక్ష బెదిరింపులకు దిగడం జరిగింది. ఇదే క్రమంలోనే చాలా సంవత్సరములుగా అటుపక్కగా వర్షపు నీరు వచ్చి చెరువులో కలిసిపోయే ఆ పిల్ల కాలువను కూడా చెడిపి వేయడం జరిగింది. అందువల్ల వర్షపు నీరు డైరెక్ట్‌గా వికలాంగుల ఇండ్లలోకి రావడం జరుగుతుంది. ఈ విషయంపై వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్ జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తామని తెలియజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అనంత వికలాంగుల సంఘం అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, ఆంజనేయులు ఉపేంద్ర గౌడ మరియు శీర్పి గ్రామస్తులు పాల్గొన్నారు.

# అయోడిన్ లోపంతో అధిక బరువు

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



అయోడిన్ లోపం పై విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

అయోడిన్ లోపం వల్ల మానవుల శరీరంలో పలు సమస్యలు ఉత్పన్నమవుతాయని వైద్యాధికారిణి నాజనీన్ పేర్కొన్నారు. సోమవారం డి.హిరెహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రధాన వైద్యాధికారి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆమె మడేనహళ్లిలోని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జాతీయ అయోడిన్ లోపం పై పరీక్షలు చేశారు. పాఠశాలలో 90 మంది విద్యార్థులకు అయోడిన్ పరీక్షలు నిర్వహించి అయోడిన్ లోపం సంభవించకుండ తీసుకోవలసిన పలు జాగ్రత్తలు విషయమై ఆమె సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో వైద్యాధికారిణి మాట్లాడుతు అయోడిన్ అనేది శరీరఆరోగ్యానికి ముఖ్యంగా థైరాయిడ్ గ్రంధి సక్రమంగాపనిచేయడానికి ముఖ్యమైనది ఖనిజలవణమని ఆమె తెలిపారు. ఇదిథైరాయిడ్‌హార్మోన్లను ఉత్పత్తిచేస్తుందని అయోడిన్‌లోపం వల్ల మెడవాపు, అధిక బరువు, అలసట, జుట్టురాలడంలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని వైద్యాధికారిణి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చాముండేశ్వరి, ఆరోగ్యకార్యకర్తలు పార్వతి, రమణ, మధుబాబు ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ, యశోద పాల్గొన్నారు.

# ఒంగోలు జాతి వృషబాల పోటీలకు మూడవ బహుమతిని అందజేసిన తెలుగుదేశం యువ నాయకులు నరసింహ మూర్తి

శెట్టూరు.(కుందిర్పి) ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మూడవ బహుమతిని అందజేసిన నరసింహ మూర్తి

కళ్యాణదుర్గ నియోజకవర్గం కుందుర్పి మండలం వడ్డీ పాలెం గ్రామంలో వెలసిన ప్రత్యక్ష గుడిబండ వీరాంజనేయ స్వామి రథోత్సవం సందర్భంగా మూడవ రోజు ఏర్పాటు చేసిన రాతి దూలం లాగుడు పోటీలో గెలుపొందిన విజేతలకు మూడవ బహుమతిని 30000 నగదు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యువ నాయకుడు నరసింహులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతర సందర్భంగా నిర్వహిస్తున్న రాతిదూలం లాగుడు పోటీలు గ్రామీణ ప్రాంతంలో చాలా ఆదరణ గల పోటీ ఈ పోటీని ఆలయ కమిటీ ప్రతి సంవత్సరం నిర్వహించడం చాలా శుభసూచకమని, ఈ పోటీ కార్యక్రమంలో తాను కూడ భాగస్వామ్నిగా అవకాశం కల్పించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నగదును అందజేసిన ములకలేడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నరసింహమూర్తిని ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో శెట్టూరు, కుందుర్పి మండల ఆంజనేయస్వామి భక్తాదులు తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచాలిసమస్యలు పరిష్కరించాలి

**ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు**

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రీస్కూల్ టీచర్లుగా, గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికల సంపూర్ణ ఆరోగ్యం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. అయితే ప్రభుత్వం తమ వేతనాలు పెంచకపోవడం, సమస్యలు పరిష్కరించకపోవడం పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టడంతో పాటు, మార్చి 2వ తేదీన విజయవాడ చలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం కళ్యాణదుర్గంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలను రూ.26,000 లకు పెంచాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ కాలంలో 43 రోజులపాటు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేస్తూ, కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అవుతున్నప్పటికీ తమ సమస్యలపై స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తూ, మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ వర్కర్లు పాల్గొన్నారు.

# ఏడిసిసి చైర్మన్ కేశవరెడ్డిని కలిసిన సింగల్ విండో ప్రెసిడెంట్లు

రొద్ధం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



కేశవరెడ్డిని సన్మానిస్తున్న ఎన్ వీరాంజనేయులు

ఏడిసిసి చైర్మన్ కేశవరెడ్డిని రొద్ధం కలిపి పెనుకొండ ఇస్లాపురం చాలుకూరు సింగిల్‌విండో ప్రెసిడెంట్లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసిశాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాసహకార కేంద్ర బ్యాంకు 130 మహాజనసభ సందర్భంగా ఏడీసీసీ చైర్మన్ కేశవరెడ్డితో పలు విషయాలు చర్చించి రాబోవు రోజుల్లో సహకార సంఘ సొసైటీలో ఖాతా ఉన్న లబ్ధిదారులకు సబ్సిడీలో లోన్లు ఎరువులు పలు విషయాలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ వీరాంజనేయులు కే రామచంద్ర నాగ చంద్ర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**కంబదూరులో కొనసాగుతున్న అంగన్వాడీల రిలే దీక్షలు**



ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట రీలే దీక్షలు చేపడుతున్న అంగన్వాడీలు

కంబదూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు వేతనాల పెంపు , మినీ సెంటర్లను ప్రధాన సెంటర్ లుగా మార్పు చేయడం, సంక్షేమ పథకాలు అమలు ఇతర సమస్యలు పరిష్కరించాలని కంబదూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీలు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సోమవారం రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిడిపిఓ భారతికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అంగన్వాడీల వేతనాలు పెంచాలని అనేకమార్లు ప్రభుత్వానికి అధికారులకు విన్నవించిన నేటికీ వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల రిలే దీక్షలు ఈనెల 23 నుంచి 27 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ రిలే దీక్షలకు సిఐటీయూ మద్దతు ప్రకటించింది.ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు అంగన్వాడీలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శకుంతల , ప్రాజెక్ట్ అధ్యక్షురాలు విజయ నిర్మల , కోశాధికారి భాగ్యమ్మ తదితర అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహస్వామి కళ్యాణోత్సవం

గుత్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



నరసింహస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో ఉన్న పురాతన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామికి వేదపండితులు శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో ఆకర్షణీయంగా అలంకరించారు. రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు షఫీ, తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి గరుడ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తాదులు, ప్రజలు పాల్గొన్నారు.

# మద్దిపి సమీపంలో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ

లేపాక్షి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



భూమిపూజ చేస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని మద్దిపి ప్రధాన రహదారిపై దాదాపు 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణానికి సోమవారం టిడిపి నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, చంద్రశేఖర్ గౌడ్, తదితరులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. చెరువు నిండితే మద్దిపి గ్రామానికి వెళ్లేందుకు తీవ్రఇబ్బందికలిగేదన్నారు. దీనిని గమనించిన నాగరాజు ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యేస్పందించి 50లక్షలరూపాయల నిధులనువిడుదలచేశారు. దీంతో సోమవారం బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా నాగరాజుమాట్లాడుతూ లేపాక్షిమండలంలో అన్నిగ్రామాల్లోని రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అవసరమైన చోట రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కంచిసముద్రం పంచాయతీలో పట్టణానికి ధీటుగా రహదారులు తయారయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బయనపల్లి రవి, శ్రీరామరెడ్డి, మంజునాథ్, మద్దిపి అంజి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై కేసు నమోదు


ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

పట్టణంలోని సరస్వతి నగర్‌కుచెందిన భూదేవికి స్థలంలోకి రానివ్వకుండా బెదిరిస్తున్న మరో మహిళపై కేసు నమోదుచేసినట్టు వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.... సరస్వతినగర్‌కు చెందిన భూదేవి 2024లో పుల్లావేమనారాయణ వద్దనుంచి ఇందిరానగర్‌లో ఒక సెంటు స్థలాన్ని రూ.10.50 లక్షలతో కొనుగోలు చేసింది. అయితే కొనుగోలు చేసిన స్థలంలో శుభ్రం చేయడానికి వెళ్లిన భూదేవిని నాగలక్ష్మీ అనే మహిళ స్థలంలో రానివ్వకుండా బెదిరించింది. దీంతో భూదేవి పిర్యాదు మేరకు నాగలక్ష్మీపై కేసు నమోదు చేసినట్టు సీఐతెలిపారు.

# కష్టం వస్తే సీఎం చంద్రబాబు పెద్దదిక్కులా ఆదుకుంటున్నారు

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పరిటాశ్రీరామ్**

ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న పరిటాలశ్రీరామ్

కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దదిక్కులా అండగా నిలుస్తున్నారని నియోజకవర్గ టీడీపీ. ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. స్థానిక ఎర్రగుంట టీడీపీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని 20 మందికి రూ.15 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులనుపంపిణీచేశారు. ఈసందర్భంగా పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ.... కష్టసమయాల్లో ఎన్టీఆర్ వైద్యసేవలు అందని వారిని సీఎం సహాయనిధి ద్వారా సీఎంచంద్రబాబునాయుడు ఆదుకుంటున్నారన్నారు. 20నెలల్లో తమ ద్వారా 304మందికి రూ.2.30కోట్లమేర సాయంఅందిందన్నారు. గత ప్రభుత్వంలో ఎప్పుడూ ఇంతపెద్దమొత్తంలో సాయంఅందలేదన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్యసేవలను మరింత బలోపేతం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతంకాటమయ్య, చింతలపల్లిమహేశ్ చౌదరి,పరిశేసుధాకర్, పణికుమార్,నాగూర్ హుస్సేన్, సంధారాఘవ,భీమనేని ప్రసాద్‌నాయుడు, పురుషోత్తంగౌడ్,రాళ్లపల్లిషరీఫ్, గుడిపాటి చంద్రశేఖర్, జింకాపురుషోత్తం,కొత్తపేటఆది,కేశగాళ్లశీన,మాదవరెడ్డి,చింతపులుసు పెద్దన్న, అత్తర్ రహీం, తలారి చంద్రమోహన్ బాబు,బొట్టుకృష్ణ, జింకల రాజన్న, పూజమొబైల్‌సాయి, లెజెండ్‌నారాయణస్వామి,బీరేశ్రీనివాసులు, రావులచెరువుకుళ్లాయప్ప,సీబీఎన్‌రామకృష్ణ,వంటరమేశ్,వెంకటనారాయణ, హేమరాజు, మాబు సాబ్, మేకల లోకేష్, ఆటో వలి,చింత జయచంద్ర, పాల్గొన్నారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ అంగన్వాడీలు ఆందోళనలకు శ్రీకారం

**- మార్చి 2న విజయవాడలో మహాధర్నా**



ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

కనేకల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :

రాష్ట్రంలో జరుగు తున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ లో బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాట పట్టారు. కనేకల్ మండల పరిధిలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన ధర్నాలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ, ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు ప్రాజెక్టు స్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహించనున్నట్లు హెచ్చరించారు.2019 నుంచి వేతనాలు పెరగకపోవడంతో పెరుగుతున్న ధరల భారం తమపై తీవ్ర ప్రభావం చూపుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2023లో 42 రోజులపాటు నిర్వహించిన సమ్మె అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం రూ.26,000 చెల్లించాలి, పెండింగ్‌లో ఉన్న 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయాలి,గ్రాట్యుటీ అమలుకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. వేతనంతో మెడికల్ లీవ్ మంజూరు చేయాలి, హెల్పర్లకు ప్రమోషన్లపై నిబంధనలు ఖరారు చేయాలి,ఖాళీగా ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలి,వేసవి సెలవులు ప్రకటించాలి అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తమ సమస్యలను చర్చించి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని అంగన్వాడీ సిబ్బంది ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.

# విశాల ఫెర్రర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఆర్డిటికు సంపూర్ణ మద్దతును ప్రకటించిన నాయకులు**

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



విశాల ఫెర్రర్‌తో ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆర్డిటీ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ మాంచు ఫెర్రర్ సతీమణి విశాల ఫెర్రర్ ను ఉరవకొండకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఉరవకొండ పట్టణంలోని మల్లేశ్వర సినిమా థియేటర్ కూడలిలో ఆర్డిటి సంస్థ సమత మహిళ కోఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశాల ఫెర్రర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా మర్యాదపూర్వకంగా కలిసి ఆర్డిటికు ఉత్తమ సంపూర్ణ మద్దతును ప్రకటించి ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజనల్ సభ్యులు చకారి కౌకుంట్ల రవి, ఎంఆర్పీఎస్ తాలూకా అధ్యక్షుడు రాంపురంచెన్నప్ప, ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ అధ్యక్షుడు బి.గోపాల్, నాయకులు యగ్గడి బసవరాజు, ఉండబండ నాగేంద్ర, ఉండబండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

**సిపిఐ, రైతు సంఘం నాయకులు డిమాండ్**

కనగానపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



తహసిల్దార్ జి. వి. ప్రసాద్‌కు వినతి పత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం సిపిఐ, రైతు సంఘం నాయకులు రైతులను ఆదుకోవాలని తహసిల్దార్ జి.వి. ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం గత ఏడాది బకాయిలు వెంటనే రైతుల ఖాతాలో జమచేయాలి.రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలి.ఉచిత పంటల బీమా పథకాన్ని పునఃద్ధరించాలి.ధరల స్థిరీకరణకు కనీసం రూ.3వేల కోట్లు కేటాయించాలిప్రకృతి విపత్తుల నిధికి రూ.4వేల కోట్ల కేటాయించాలి. వడ్డీ రాయితీకి రూ.2 వేల కోట్లు కేటాయించాలి. మైనర్ ఇరిగేషన్ కి కనీసం రూ. 5వేల కోట్లు కేటాయించాలి. ఇన్ పుట్ సబ్సిడీలు,పంటల బీమా పరిహారం వెంటనే చెల్లించాలి.గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి. రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకోవాలి. కౌలురైతులకు ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం రూ.2లక్షల వరకు షూరిటీ లేని పంట రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బెల్లం మహదేవ్, సిపిఐ కార్యదర్శి మెండెం బాలరాజు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలగొండ మల్లికార్జున రైతు సంఘం నాయకులు ముత్యాలప్ప, ఆదినారాయణ, పసల నాగరాజు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# మదర్‌ప్లాంట్‌లో మస్తుగా మంచినీళ్లు ఉన్నా గ్రామాలకు వదలక ప్రజల ఇబ్బందులు

అగలి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి సంతమార్కెట్ వద్ద దాదాపు 2.50కోట్ల వ్యయంతో ప్రజల తాగునీటి అవసరాల కోసం మంచి నీరు అందించడానికి ప్లాంట్‌ను నిర్మించారు. బోర్లు తవ్వి, పైప్‌లైన్ ఏర్పాటు చేసి మదర్‌ప్లాంట్ వద్ద వృద్ధి చేసిన మంచి నీటిని ట్యాంకర్ ద్వారా 18 గ్రామాలకు సిస్టన్లకు నీళ్లను వదలాలి. కోడిపల్లి, హనుమనపల్లి, పూలపల్లి తదితర గ్రామాలకు శుద్ధి చేసిన మంచి నీటిని సరఫరా చేయడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీళ్ల సంవృద్ధిగా ఉన్నా రెండు మూడు రోజులకోసారి కూడా సక్రమంగా సరఫరా చేయరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీళ్ల సమస్య ఉండి సరఫరా చేయకపోతే ఒక కారణం ఉంటుంది. కానీ సంవృద్ధిగా మంచి నీరు ఉన్నా తమ గ్రామాలకు సక్రమంగా శుద్ధ నీరు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూలపల్లి గ్రామంలో ఉన్న తాగునీటి సిస్టన్‌కు కాయిన్ వేసే పరికరం, సాంకేతిక సమస్య వల్ల 20 రోజులుగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఆయా గ్రామాలకు సక్రమంగా రోజుకోసారైనా నీటితో నింపాలని ప్రజలు కోరుతున్నారు.

# గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

వజ్రకరూరు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండలంలోని రాగులపాడు పంప్ హౌస్ వద్ద సోమవారం గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ నాగ స్వామి తెలిపారు. కాలువలో మృతదేహం కొట్టుకు వచ్చినట్లు పంప్ హౌస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకొని మృతి దేహాన్ని వెలికి తీశారు. సుమారు 35 సంవత్సరాలు వయసు ఉన్నట్లుగా తెలిపారు. మృతదేహాన్ని గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

# వైభవంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విగ్రహం ఊరేగింపు

**నేటి నుంచి 26 వరకు కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు**

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



లక్ష్మీవెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



ప్రతిష్టించనున్న లక్ష్మీవెంకటేశ్వర స్వామి విగ్రహం

లక్ష్మీవెంకటేశ్వర స్వామి విగ్రహం ఊరేగింపు కార్యక్రమం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ సప్తమి సోమవారం వైభవంగా జరిగింది. పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంవద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో లక్ష్మీవెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 24వ తేదీ నుండి నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా స్థానిక షిరిడిసాయి బాబా దేవాలయం నుంచి ట్రాక్టర్లో లక్ష్మీవెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని కొలువుదీర్చి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ చెక్క భజన కళాకారుల ప్రదర్శన నడుమ మహిళలు కళశాలతో ముందు నడవగా పట్టణ వీధుల్లో విగ్రహం ఊరేగింపు కార్యక్రమం వైభవంగా కొనసాగగా విగ్రహాన్ని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం చేర్చారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అర్చకులు మాట్లాడుతూ 26వ తేదీన ఉదయం భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనాలని అభివృద్ధి కమిటీ కోరింది.

# మొదటి రోజు పరీక్షకు 565 మంది విద్యార్థులు గైర్హాజరు..

కొత్తచెరువు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మొదటిరోజు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష లు ప్రశాంతంగా జరగాయని డిఐఈఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు . జిల్లా వ్యాప్తంగా 42 పరీక్ష కేంద్రాలయందు పరీక్షలు జరిగాయి. నేడు ప్రథమ సంవత్సర జనరల్ విద్యార్థులకు తెలుగు ,హిందీ , సంస్కృతము మరియు ఉర్దూ పరీక్షలు జరిగాయి. ఒకేషనల్ విద్యార్థులకు బిసీది పేపర్ 1 పరీక్ష జరిగింది. జనరల్ విద్యార్థులలో 10621 మందికి గాను 10177 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.444 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 1469 మందికి గాను 1348 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.121 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు మరియు కస్టోడియన్లు జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

# మా నిధులు మాకు ఇవ్వండి

**- గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోంది...స్పందించి మంజూరైన మొత్తం నిధులు సర్పంచులకు ఇవ్వండి**

**- జిల్లా కేంద్రంలోని స్పందనలో ఫిర్యాదు చేసిన గోరంట్ల మండల సర్పంచులు**

గోరంట్ల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సర్పంచులు



జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

గోరంట్ల మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో పలు అభివృద్ధి పనులు ఒక సంవత్సరం నుండి చేస్తున్నామని కానీ తమకు మొదటి విడతలో 40 శాతం మాత్రమే బిల్లులు చెల్లించారని మిగిలిన 60 శాతం బిల్లులతో పాటు 2వ విడతలో వచ్చిన నిధులు గత ఏడాది జూన్ నెల నుండి ఇప్పటి వరకు బిల్లులు చెల్లించలేదని సర్పంచులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన 15వ ఫైనాన్స్ నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వం కోతలు విధించడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోందని వెంటనే జిల్లా అధికారులు స్పందించి పంచాయతీల అభివృద్ధి కోసం మంజూరైన మొత్తం నిధులను సర్పంచులకు ఇవ్వాలని సోమవారం జిల్లా కేంద్రంలోని స్పందనలో గోరంట్ల మండల సర్పంచులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత ఇఓఆర్‌డి. ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో అప్పులుచేసి అభివృద్ధి పనులు చేయించామని దాదాపు 6 నెలల నుండి బిల్లులు పెట్టకుండ కాలయాపన చేస్తున్నారన్నారు. మా విన్నపాన్ని మన్నించి గ్రామ పంచాయతీలకు రావాల్సిన బకాయి బిల్లులు వెంటనే చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# రైతుల చిరకాల కాంక్షను తప్పకుండా నెరవేరుస్తాం

**- 12 చెరువులకు నీళ్లు నింపి తీరుతాం...మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి**

గుంతకల్లు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



మాట్లాడుతున్న గుమ్మనూరు నారాయణస్వామి

రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుండి పిల్ల కాలువల ఏర్పాటు పూర్తి చేసి రైతుల చిరకాల కాంక్షను తప్పకుండా నెరవేరుస్తామని మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి పేర్కొన్నారు. సాగునీటి సాకారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక దీక్షలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ పిల్ల కాలువల ద్వారా నియోజకవర్గంలోని 12 చెరువులకు నీరు నింపి తీరుతామన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారని, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. చంద్రబాబునాయుడు రాగులపాడు నుండి చెరువులకు నీరిచ్చేందుకు 2017 లోనే నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. అనంతరం 2019 నుండి 24 వరకు ఉన్న వైసీపీ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయం ఎమ్మెల్యే తీసుకెళతారన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కేవలం 90 రోజుల్లోనే హంద్రీనీవా విస్తరణ పనులు పూర్తి చేసి రైతులను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామన్నచౌదరి, పార్టీ సీనియర్ నాయకులు కేశప్ప, కౌన్సిలర్లు రవి, విద్యారాణి, నాయకులు ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, హనుమంతు, చికెన్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

03ATP23_03ATP23.qxd 23-02-2026 PM 11:00 Page 1



## వాల్మీకి ఉద్యోగి రవికుమార్‌పై దాడిని ఖండించాలి - వాల్మీకి ఉద్యోగుల సంఘం డిమాండ్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వాల్మీకి ఉద్యోగుల సంఘం నాయకులు

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వినాయక్ నగర్ సచివా లయంలో అడ్మిన్‌గా పనిచేయుచున్న బోయ రవి కుమార్ దగ్గరికి వచ్చిన ఎర్రిస్వామి అను వ్యక్తి సంబంధిత డాక్యుమెంట్స్ ఏవీ సమర్పిం చకుండా టైటిల్ మార్పు చేయమని ఒత్తిడి చేయడం, నిబంధనలు ఒప్పుకోవని నిరా కరించిన రవికుమార్‌పై దాడి చేయడం జరిగింది. ఈ సంఘటనపై కలెక్టర్‌ని కలిసిన వాల్మీకి ఉద్యోగుల సంఘం సంబంధిత వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాధర్ వాల్మీకి, నాగరాజు, ఈశ్వర్ బాధితులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు హిజ్రాలకు ఐడి, హిజ్రా సర్టిఫికెట్ల అందజేత

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, యస్.శాంతి, అనంత పురం హెచ్. ఆద్యా కుడేరు అనే ఇద్ద రు హిజ్రాలకు ఐ.డి.కార్డు, హిజ్రా సర్టిఫికెట్ అందజేశారు. జిల్లాలో హిజ్రాలు అందరూ ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణమే మంజూరు కాబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోల, సహాయ సంచాలకులు, అర్చన, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ జెఏసి సెక్రటరీ జనరల్‌గా సిద్ధపు రామాంజనేయులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



సిద్ధపు రామాంజనేయులు

ఏపీ జెఏసి అనంతపురం జిల్లా సెక్రటరీ జనరల్‌గా ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధపు రామాంజనేయులు ఎన్నిక య్యా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నిక కాబ డిన జిల్లా జేఏసీ కార్యవర్గం జిల్లాలో ఉన్నటువంటి ఉద్యోగ, ఉపా ధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, ఆర్థిక బకాయిలు చెల్లించాలని, పెండింగ్ డిఎలు తక్షణమే మంజూరు చేయాలని, 12వ వేతన సవరణ కమిటీ వేసి ఐ.ఆర్30 శాతం ప్రకటించాలని, మేము నెంబర్ 57ని ఇంప్లిమెం ట్ చేయాలని, సిపిఎస్‌ని రద్దుచేసి ఓపిఎస్‌ని కొనసాగించాలని, లేకపోతే ఏపీ జేఏసీ జిల్లా నాయకత్వం భవిష్యత్తులో ఉద్యమం చేయడానికి వెనకాడమని తెలియజేస్తూ జేఏసీ వేదికను మరింత బలోపేతం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పరీక్ష సమయంలో విద్యార్థులకు విద్యా సామిగ్రి పంపిణీ

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో



విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేస్తున్న దృశ్యం

అనంతపూర్‌లో దాత నాగ రాజు, శివ గారి సహాయ సహ కారాలతో సేవకులు పిల్లలకి పరీ క్షా సమయంలో కావలసినటు వంటి నాలుగు, పెన్నులు, రెండు పెన్సిళ్లు, స్కేలు, ఎరేజర్, గ్రాఫ్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ.. శ్రీవారి సేవకులు సేవా కార్యక్రమాలు అనంత పురంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది, 50 మంది పిల్లలకి ఒక సెట్ ఒక్కొక్కరికి దాతలు, శ్రీవారి అందించడం జరిగింది. ప్రతి ఒక్కరు పరీక్షలు బాగా రాసి అత్యుత్తమైన మార్కులు తెచ్చుకోవా ల్సిందిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు శివ, నాగరాజు, హనుమంతు, ప్రసాద్, అనిల్, ప్రకాష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి పూజా కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



సరస్వతి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం నగరంలోని అశోక్‌నగర్‌లోగల మినర్వా ఇంగ్లీ ష్ మీడియం స్కూల్‌లో సరస్వతి పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమం 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక పూజలు, హోమాలతోపాటు పాఠశాల మొత్తం విద్యార్థుల సమక్షంలో నిర్వ హించారు.

## పిఎస్ హెచ్‌ఎం సమస్యలపై న్యాయపోరాటం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఏపీపీఎస్ హెచ్‌ఎంల సమస్యల పరిష్కారానికై ప్రత్యేక సమావేశాన్ని రాష్ట్ర విద్యాశాఖ ఏర్పాటు చేయాలని ఏపీపీఎస్ హెచ్‌ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి.వి ప్రసాద్, డా.ఎస్.రామాంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో విద్యా శాఖను కోరారు. పలు రకాల సమస్యలతో సతమతమ వుతున్నట్లు తెలిపారు. కీలకమైన సమస్య పరిష్కరించకుండానే పదోన్నతులు, నియామకాలు, బదిలీలు జరపడం వల్ల పిఎస్ హెచ్‌ఎంలుగా యాక్ట్ చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. దీనిపై విద్యాశాఖ మంత్రి స్పందించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పిఎస్ హెచ్‌ఎంల ఆధ్వర్యంలో నిరసన కార్యాచరణ మలిదశ కార్యక్రమాన్ని త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

## పిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ పరీక్ష ప్రశ్న పత్రం విడుదల




ప్రశ్నపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అనంతపురం నగర కేంద్రంలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ పాఠశాలలి పిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి, ప్రతిభా భారతి అధ్యక్షతన 10వ తరగతి మోడల్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ రంగస్వా మి, నేతాజీ స్కూల్ హెడ్ మాస్టర్ ప్రకాష్, నేతాజీ స్కూలు ఉపాధ్యాయ సాయప్ప, నాగభూషణం, పిఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ ఆలం, పిఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ పాల్గొన్నారు. సందర్భంగా వారు 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ ప్రశ్న పత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా పిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10వ తరగతి మోడల్ టెస్టును సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క విద్యార్థి రాయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హిరణ్య, జిల్లా సహాయ సహాయ కార్యదర్శిరాలు ఉమాదేవి, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న ఛలో విజయవాడ- అంగన్వాడీల మహా ధర్నాను జయప్రదం చేయండి

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీ కార్మికుల వేతనాలు పెంచాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 23న అనంతపురం అర్బన్, రూరల్ ప్రాజెక్ట్ కార్యాలయాల ముందర రిలే నిరాహార దీక్షలు నిర్వహించినట్లు సిఐటియుజిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, ఆంధ్రప్రదేశ్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రమాదేవి తెలిపారు. ఐసిడిఎస్‌కు తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని, అంగన్వాడీలకు గౌరవ వేతనాలు ప్రకటించాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మార్చి 2న విజయవాడలోని అలంకార్ సెంటర్ వద్ద నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సేవలందిస్తున్న అంగన్వా డీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ఐసిడిఎస్ ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తయినప్పటికీ అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించకపోవడం, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి హక్కులు అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. గత ఏడు సంవత్సరాలుగా ధరలు విపరీతంగా పెరిగినా ఒక్క రూపాయి వేతనం కూడా పెంచలేదని, 42 రోజుల చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని ఇచ్చిన రాతపూర్వక హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు తగిన నిధులు కేటాయించకపోవడం, అంగన్వాడీల అవసరాలకు సరిపడా బడ్జెట్ లేకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కార్పొరేట్లకు భారీ రాయితీలు ప్రకటించినప్పటికీ ఐసిడిఎస్‌కు మాత్రం తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. అంగ న్వాడీ వర్కర్లు, హెల్పర్లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గౌరవ వేతనాలు పెంచడం, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయడం, 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చ డం, వేసవి సెలవుల జీఓ మరియు మార్నింగ్ స్కూల్ జీఓ వెంటనే జారీ చేయడం, లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు పరిమాణం పెం చడం, మెనూ ఛార్జీలు పెంచడం, ఉచిత గ్యాస్ సరఫరా చేయడం, అర్బన్-రూరల్ తేడా లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయా లని వారు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 23, 24 తేదీలలో ప్రాజెక్ట్ స్థాయిలో, ఫిబ్రవరి 25, 26 తేదీలలో జిల్లా స్థాయిలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతా యని, మార్చి 2న విజయవాడ లోని అలంకార్ సెంటర్ వద్ద జరిగే మహా ధర్నాకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు అరుణ, సరళ కుమారి, షాహినా, సెక్టార్ నాయకులు కుళ్లా యమ్మ, పార్వతి, దేవి, రమ్య, వసంత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడి వర్కర్లు, టీచర్లు

## బెటాలియన్ లో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని జంతులూరు గ్రామ సమీపంక్ష ఉన్న 14వ పోలీసు బెటాలియన్ ప్రాంతంలో మౌళిక వసతుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడిందని ఎంపీపీ దాసరి సునీత అన్నారు. సోమవారం బీటీ రోడ్డుకు భూమిపూజ నిర్వహించారు. ఈ భూమిపూజకు వారితోపాటు అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి, డిఎస్పీ వెంకటశివారెడ్డి, డిప్యూటీ ఎంపీడిఓ సదాశివా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ రూ,1.94 కోట్ల వ్యయంతో 4.08 కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ప్రత్యేక చొరవ అధికారుల సమన్వయం ఫలితంగానే అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లబించాయన్నారు. రోడ్డు పూర్తియిన తరువాత బెటాలియన్ సిబ్బంది, గ్రామస్తులకు మెరుగైన రాకపోకలు సులభమవడంతో పాటు అత్యవసర సేవలు వేగంగా అందుబాటులోకి వస్తాయన్నారు. ముఖ్యంగా వర్షకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగి రవాణావ్యవస్థ మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ప్రాంత అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే స్థానిక ప్రజలు, పోలీ సులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాము, పివి రాజులు, సుధీర్ కుమార్, బిడ బ్యూఓ ఆఫీసర్ ఆర్ ఎస్ఐ శ్రీధర్, ఆర్ఎస్ఐలు జెఎ చంద్రబాబు, మధుబాబు, ఎంపీపీ భర్త బుల్లే నారాయణస్వామి, పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



బీటీ రోడ్డు భూమిపూజలో పాల్గొన్న ఎంపీపీ సునీత

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం బుక్కరా యసముద్రం మండల కమిటీ జిల్లా కలెక్టర్‌ను కోరిన ఏపి రైతు సంఘం ఈ సందర్బంగా నాయకులు మాట్లడుతూ ఖరీఫ్ రబీలో సాగుచేసిన పంటలకు ప్రవేట్ వ్యాపరస్తులు సిండికేట్‌గా ఏర్పడి ధరలు తగ్గిస్తున్నారు. దీంతో పండిన పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు నష్టపోతు న్నారు. ప్రభుత్వం రైతుల వద్ద పంట ఉన్నప్పుడు కొనుగోలుచేయకుండా ప్రవేట్ వ్యాపరస్తులు అమ్ముకున్నతరువాత కొనుగోలు కేంద్రలు పెట్టడంవల్ల రైతులకు ప్రయోజనం ఉండదని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2400 రూపాయలు, ప్రవేట్ వ్యాపారస్తులు కేవలం 1600లకు మించి కొనడం లేదు. పత్తికి మద్దతు ధర 8110 రూపాయలు ఉంటే ప్రవేట్ వ్యాపారస్తులు 6వేల నుండి 6500 లకు మించి కొనడంలేదు. ప్రభేఉత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శివా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, రాంబూపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, రామచంద్రారెడ్డి, క్రిష్ణ గోపా ల్‌రెడ్డి, తదితిరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌కు మెమరాండం ఇస్తున్న ఎపి రైతుసంఘం నాయకులు

## సంపూర్ణ అక్షరాస్యతే అక్షరాంధ్ర లక్ష్యం

### - ఈ ఏడాది 1,25,578 మందిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం - అక్షర ఆంధ్ర పోస్టర్స్ విడుదల

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

జిల్లాలోని అక్షర ఆంధ్ర కార్యక్రమమునకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సోమవారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో పోస్టర్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు సంబంధించి నిర్దేశించిన టార్గెట్‌ను దృష్టిలో ఉంచుకొని 100 అక్షరాస్యులుగా మార్చడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా జిల్లా/ మండల/గ్రామ/వార్డు అధికారులందరూ అక్షర కేంద్రాలను సందర్శించి హాజ రుశాతాన్ని పెంచి, కార్యక్రమము సజావుగా నడిపించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ నెల 28న జరిగే ప్రీ ఫైనల్ పరీక్ష, మార్చి నెలలో జరిగే ఫైనల్ పరీక్షకు అందరు అభ్యాసకులు ఉత్తీర్ణులు కావాలని, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, అడిషనల్ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి, జిల్లా పంచాయతి అధికారి, డిఆర్డిఏ పి.డి, డిడబ్ల్యు ఎంఏ పిడి, మెప్మా పిడి, వయోజన విద్యాశాఖ డిడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

## కీ.శే.సుబ్బయ్య సేవలు ఎనలేనివి - భార్య లీలావతికి ఘన సన్మానం

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం (రిజిస్టర్ నెంబర్ 118/1982) ఆధ్వర్యంలో 9 డిసెంబర్ 2024లో బార్డర్‌లో వీరమరణం పొందిన మాజీ సైనికుడు కీర్తిశేషుడు వి.సుబ్బయ్య సేవలకు ప్రతిఫలంగా ఆయన భార్య లీలావతికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం తరఫున లీలావతికి మాజీ సైనికులు, సైనిక పరివారాల ద్వారా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సుబ్బయ్య దేశానికి చేసిన సేవల ను ఆయన భార్య లీలావతి గుర్తు చేస్తూ భావుకులయ్యారు. మాజీ సైనికులు ఆమెకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగ్యమ్మ, విజ యమ్మ, మాజీ సైనికుల సంఘ జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ దూదేకుల షేకన్న, ప్రధాన కార్యదర్శి పట్నం ఉమామహేశ్వరరావు ట్రెజరర్ తిమ్మారెడ్డి, రవి కుమార్, నాగిరెడ్డి, నరసింహులు, సిద్ద న్న, ఈశ్వరయ్య, బండి వెంకట రమణ, పెంచలయ్య హుస్సేన్, బాలస్వామి, మణికు మార్, ప్రసాద్, అబ్దుల్ ఖాదర్, బషీర్ అహ్మద్, వెంకట నాయుడు, నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.




కీ.శే.సుబ్బయ్య భార్య లీలావతిని సన్మానిస్తున్న దృశ్యం

## ఏపీలో వెయ్యి స్టోర్లతో బలోపేతమైన అపోలో ఫార్మసీ

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో

భారతదేశంలో అతి పెద్ద, అత్యంత విశ్వసనీయమైన ఫార్మసీ నెట్‌వర్క్ అపోలో ఫార్మసీ.. ఆంధ్రప్రదేశ్‌లో తన వెయ్యో స్టోర్‌ను ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. విశాఖపట్నంలోని స్టోర్‌ను నగర పోలీసు కమిషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అపోలో ఫార్మసీ సీఈఓ పి.జయ కుమార్, సీఓఓ బాలమురుగన్‌లు పాల్గొన్నారు. అపోలో ఫార్మసీ దుకాణా లు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని 15 జిల్లాల్లో ఉన్నాయి. వీటన్నింటిలో కలిపి 7 వేల మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు 50వేలకు పైగా నాణ్యమైన మం దులు, ఇతర వెల్‌నెస్ ఉత్పత్తులను ఇది అందిస్తోంది. వీటిలో చాలావరకు స్టోర్లు రోజుకు 24 గంటలూ పనిచేస్తాయి. అన్ని జిల్లాలకూ మందులు చాలా వేగవంతంగా అందిస్తూ, అత్యవసరమైన వైద్య సేవలను కూడా ప్రతిరోజూ విస్తరిస్తోంది. ఈ సందర్భ ంగా నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ. .నాణ్యమైన మందులు, ఇతర వెల్‌నెస్ ఉత్పత్తులు అందుబాటులో ఉండడం అనేది ప్రజారోగ్య రంగంలో చాలా కీలకం. పౌరులకు సమర్థంగా ఈ తరహా వైద్య సేవలు అందించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఈ స్థాయిలో కల్పిస్తున్న ందుకు అపోలో ఫార్మసీని నేను అభినందిస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కు వారి సేవలు మరింతగా అందించడం కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.





అపోలో స్టోర్లను ప్రారంభిస్తున్న నగర పోలీసు కమిషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ

## భాష్యం విద్యాసంస్థల్లో కన్నుల పండుగగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డులో గల భాష్యం విద్యా సంస్థల్లో 10వ తరగతి విద్యార్థులకు ఆదివారం వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు జీవిఎన్ ప్రసాద్ పాల్గొన్నారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు జీవితంలో ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని ఒక ప్రణాళికతో చదివితే లక్ష్యాన్ని చేరుకోవడం సులభమని లాంగ్వేజ్‌లను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. జెడ్ ఐఓ రవివర్మ మాట్లాడుతూ..విద్యార్థులు తమ తల్లిదండ్రుల పట్ల పాఠశాల పట్ల గురువుల పట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండాలని కష్టపడితే ఏదైనా సాధించగలరని భవిష్యత్తును అంచనా వేయాలని విద్యలో మెలకులు నేర్చుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ బాలకృష్ణ మాట్లాడుతూ.. నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని ఆ లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళిక చేసుకోవాలని ప్రణాళికని తూచా తప్పకుండా ఆచరించినప్పుడు మాత్రమే లక్ష్యాయాన్ని చేరుకోగలరని తల్లిదండ్రులు పడుతున్నటువంటి కష్టాలను గమనించి మసులుకోవాలన్నారు. విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో చూపరుల కళ్లను మేర మెట్లు గొలిపారు, కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్రామ్, అనంతపు రం జిల్లా జెడ్ ఈవో రవి వర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్‌ఎం జ్యోత్స్న, సిబ్బంది, విద్యార్థులు వీడ్కోలు సభలో తమ అనుభవా లను పంచుకొని భావోద్వేగానికి లోనయ్యారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

## హోరాహోరీగా రాతిదూలం లాగుడు పోటీలు



రాతి దూలం లాగుతున్న వృషభాలు



విజేత వృషభాల యజమానులకు నగదు బహుమతి అందిస్తున్న మండల ఇంఛార్జ్ ధర్మవరపు బాలాజీ,నాయకులు

ఆత్మకూరు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని సనప గ్రామంలో వెలసిన మాధవ రాజుల స్వామి పరుష సందర్భంగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ విభాగం రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన సీనియర్ విభాగం వృషభాల రాతిదూలం పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈ పోటీలను తెలుగుదేశం పార్టీ మండల ఇంఛార్జ్ ధర్మవరపు బాలాజీ ప్రారంభించారు. పోటీలల్లో గుంటూరు జిల్లా కొండబాలవారిపాలెం రైతు జి.పి చౌదరి చెందిన వృషభాలు 4430.03 అడుగులు దూరం లాగి మొదటి స్థానంలో నిలిచి 50 వేలు రూపాయలు, అనంతపురం జిల్లా రేగడి కొత్తూరు చెందిన గౌతమిరెడ్డికి చెందిన వృషభాలు 4000 అడుగులు దూరం లాగి రెండవ స్థానంలో గెలుపొంది 40వేలు రూపాయలు, మూడవ స్థానంలో మేడిమేకలపల్లి తోట తిరుపాల్ రెడ్డికి చెందిన వృషభాలు 3928 అడుగులు దూరం లాగి 30 వేలు రూపాయలు గెలుపొందాయని, సోమలదొడ్డి గ్రామం వీరశేషరెడ్డికి చెందిన వృషభాలు 3500 అడుగులు దూరం లాగి నాలువ స్థానంలో నిలిచి 20 వేలు రూపాయలు, ఓబుళపతి ఆచారికి చెందిన వృషభాలు 3423 అడుగులు దూరం లాగి ఐదవ స్థానంలో నిలిచి 10 వేలు రూపాయలు బహుమతి సాధించాయి. రాతి దూలం పోటీలల్లో గెలుపొందిన విజేత వృషభాల యజమానులకు మండల తెదేపా ఇంఛార్జ్ ధర్మవరపు బాలాజీ నగదు పురస్కారాలతో పాటు జ్ఞాపికలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మండల తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెరవలిలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట

### - హాజరైన అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ

శింగనమల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టలో ఎంపి అంబికా లక్ష్మినారాయణ

మండల పరిధిలోని పెరవలి గ్రామంలో సోమవారం వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా అనంతపురం పార్లమె ంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ హాజర య్యారు. ఈ మహోన్నత కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, కోలా టం, భజనలు నిర్వహించారు. కోలాటంలో ఎంపి అంబికా లక్ష్మినారా యణ స్వయంగా పాల్గొనడంతో ప్రజలు పెద్ద ఎత్తున సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. వాల్మీకులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియ త్వరలోనే మొదలవుతుందని ఆయన గుర్తు చేశారు. ప్రతి వాల్మీకి తమ బిడ్డలను బాగా చదివించాలని, వాల్మీకి మహర్షి గొప్పదనం తెలుసుకుని, ఆయన తెలియజేసిన విధంగా మంచి సాంప్రదాయాన్ని అలవాట్లను నేర్చుకోవాలన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జీవించి అందరూ కలిసికట్టుగా పండుగలు చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం జడ్పి చైర్‌పర్సన్ భోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. వాల్మీకి రామాయణం మానవాలికి ఆదర్శమని, సమాజంలోని అన్ని బంధాలకు ఒక మార్గదర్శకం అన్నారు. అనంతరం స్థానిక మహిళలు ఎంపి అంబికా లక్ష్మినారాయణను, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మను సత్కరించి, షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరవలి గ్రామ పెద్దలు పుచ్చకాయల చిదానందనాయుడు, దామోదర్‌నాయుడు, పుచ్చకాయల రాము, బోగం మద్దిలేటి, నాగరాజు, శ్రీనివాసనాయుడు, వీరనారాయణ, బుడ్డాల రాజశేఖర్, బొబ్బిలి పులి, చంద్ర, నారాయణస్వామి, గాంధీ, పెద్ద తిరుపాల్, బొట్టు కృష్ణ, వీరన్న, సాంబ, బోగం తిమ్మప్ప, తిమ్మన్నగారి కృష్ణ, భాస్కర్‌రెడ్డి, పప్పుల రాజు, వీరాంజినేయులు, వరదరాజులు పెద్ద ఎత్తున వాల్మీకి సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెరవలి గ్రామస్తులు మాట్లాడుతూ.. రెండు రోజులపాటు సిఐ కౌలుట్లయ్య, శింగనమల ఎస్ఐ విజయ్‌భాస్కర్, గార్లదిన్నె ఎస్ఐ గౌస్, నార్పల ఎస్ఐ సాగర్, పోలీసు సిబ్బంది పాల్గొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



వాల్మీకి విగ్రహ ప్రతిష్టలో జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

## .బ్రహ్మసూత్ర శివలింగంకు ప్రత్యేక పూజలు



శివయ్య పూజలో గ్రామస్తులు

శింగనమల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామంలో వెలసిన బ్రహ్మసూత్ర శివలింగంకు, ఆంజినేయస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. దేవాలయం ప్రారంభించి సోమవారంకు సంవత్స రం కావస్తుం డటంతో ఊరి అందరి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమా లు నిర్వహించి వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దాసరి గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ.. కందుల పద్మనాభయ్య ఆలయ నిర్మాణానికి 50,116 రూపాయలు అందించారన్నారు.

04ATP23_04ATP23.qxd 23-02-2026 PM 10:49 Page 1



# నెమలి వాహనంపై విహరించిన చంద్రమౌళీశ్వరుడు

## ఉత్సవాన్ని తిలకించడానికి భారీగా తరలి వచ్చిన భక్తులు


నెమలి వాహనోత్సవం జరుగుతున్న దృశ్యం


ఉత్సవమూర్తిను ఊరేగింపుగా తెస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

గవిమఠం సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ సప్తమి సోమవారం రాత్రి నెమలి వాహనోత్సవం వైభవంగా జరిగింది. తొలుత గవి సిద్దేశ్వరస్వామి, చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవ రాజేంద్ర మహాస్వామి, ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవ రాజేంద్ర మహాస్వామి, మఠం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ ఆధ్వర్యంలో చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవమూర్తులను మేళ తాళా లు, డప్పు వాయిద్యాల నడుమ ప్రత్యేకంగా శోభాయ మానంగా తీర్చిదిద్దిన రథంలో నెమలి వాహనంపై కొలువు దీర్చి శాస్త్రోత్తంగా పూజలు నిర్వహి ంచిన అనంతరం గజలక్ష్మి ముందు నడవగా ఉత్సవాన్ని నిర్వహించారు. నెమలి వాహనోత్సవం మఠం వద్ద నుండి ప్రారంభమై ఎదురు బసవన్న గుడి వరకు కొనసాగగా తిరిగి యథాస్థానానికి చేర్చారు. ఉత్సవంలో మఠం సిబ్బంది నారాయణస్వామి గోపీనాథ్, మధుబాబు, వెంకటేష్, రఘు, కరిబసి, పోలీస్ కమ్యూనికేషన్స్ ఎస్సై పాటిల్ రాజశేఖర్, వీరశైవ సంక్షేమ సమాజం పెద్దలు పాటిల్ నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్ , చంద్రమో ళి, తిప్పే స్వామి, కె.బసవరాజు, సుధాకర్ రెడ్డి, విజయ్, రామ్మోహన్, డిష్ మల్లికార్జున, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గౌరవానికి మంగళం..వేతనానికి తిలోదకం..!

## ః పేరుకే ప్రజాప్రతినిధులు..తీరుకేమో ఉత్సవమూర్తులు - నిధులు, పనులు, వేతనాలు లేని ప్రాతినిథ్యం - ప్రాదేశిక సభ్యులకు అందని రూ.66.60 లక్షల గౌరవ వేతనం


ఇటీవల తమ వేతనాలపై ప్రశ్నించిన ఎంపీటీసీ సభ్యులు రాజు


గౌరవం లేదు..వేతనం లేదంటున్న ఎంపీటీసీ సభ్యులు

యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ః

పల్లెలను ఆర్థికంగా, సామాజికంగా పరిపుష్టం చేయడంలోనూ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరువ చేయడంలోనూ, అధికార యంత్రా ంగాన్ని ప్రజలకు జవాబుదారీ చేయడంలోనూ, ప్రభుత్వ సేవలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా పర్యవేక్షించడంలోనూ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పాత్ర ఎంతో కీలకం. అలాంటి ప్రజా ప్రతినిధుల్లో సర్పంచుల తర్వాత ప్రజలకు అతి చేరువగా ఉండేది మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ(ఎ ంపీటీసీ) సభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు. తాడిపత్రి నియోజ కవర్గంలోని తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాల పరిధిలోని 58 ఎంపీటీసీ స్థానాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఎంపీటీసీ సభ్యులకు ఇవ్వాల్సిన కనీస గౌరవానికి కూడా అధికారులు మంగళం పాడారని కొందరు ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ః గౌరవానికి మంగళం..!** రాష్ట్ర ప్రభుత్వంతో ప్రమేయం లేకుండా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక హక్కులు, విధులు ఉన్నాయనే సంగతిని మరిచి పోతున్న అధికారులు..ప్రభుత్వం ఏ పార్టీకి చెందిన నాయ కులదైతే ఆ నాయకులనే అనధికార ప్రజా ప్రతినిధులుగా భావిస్తూ వారినే అతిగా గౌరవిస్తున్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఆయా సందర్భాల్లో ఆయా ప్రాంతాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులకు తప్పని సరిగా సరైన హోదా కల్పి ంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ మండల, పంచాయతీ స్థాయి అధికారులు ఎంపీటీసీ సభ్యులను సభావేదికలపైకి ఆహ్వానించడం లేదని ఏకంగా సర్వసభ్య సమావేశాల్లోనే వారు ఆక్రోశం వెల్లగక్కుతున్నారు. మా పరిధిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో..ఏయే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారో కూడా కనీస సమాచారం కూడా ఇవ్వలేని దుస్థితిలో స్థానిక అధికారులు ఉండిపోతున్నారని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ః వేతనాలకు తిలోదకం..!** నియోజకవర్గంలోని తాడిపత్రి మండలంలో 19 మంది, యాడికిలో 16 మంది, పెద్దవడుగూరులో 13 మంది, పెద్దపప్పూరులో 10 మంది చొప్పున 58 మంది ఎంపీటీసీ సభ్యులు న్నారు. వీరికి 2024 ఆగస్టు నెల నుంచి నేటి వరకు అంటే దాదాపు 30 నెలలుగా గౌరవ వేతనమే దక్కలేదు. ఒక్కో ఎంపీటీసీ సభ్యునికి నెలకు రూ. 3 వేలు చొప్పున 30 నెలలకు రూ.90 వేలు వంతున 58 మందికి రూ. 52.20 లక్షలు అందాల్సి ఉంది. ఇక ఎంపీపీలకు నెలకు రూ. 6 వేల వంతున 30 నెలలకు రూ. 1.8 లక్షల చొప్పున నాలుగు మండలాల ఎంపీపీలకు ఇప్పటి వరకు రూ. 7.20 లక్షలు అందాల్సి ఉంది. అదే రీతిన నాలుగు మండలాల జడ్పీటీసీ సభ్యులకు కూడా నెలకు రూ. 6 వేల వంతున 30 నెలలకు రూ. 1.8 లక్షల చొప్పున ఇప్పటి వరకు రూ. 7.20 లక్షలు రావాల్సి ఉంది. ఆ లెక్కన నియోజకవర్గంలోని మొత్తం ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు, ఎంపీపీలకు కలిపి రూ. 66.60 లక్షలు గౌరవ వేతనం అందాల్సి ఉంది. ఇది రాష్ట్రవ్యాప్త సమస్య కావడంతో ఉన్నతాధికారులు స్పందించి త్వరలో పదవీ కాలం ముగియనున్న తమకు తగిన గౌరవం దక్కక పోయినా కనీసం గౌరవ వేతన మైనా దక్కేలా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రాదేశిక సభ్యులు కోరుతు న్నారు. తమ వేతనాన్నే సాధించుకోలేక పోయిన ప్రాదేశిక సభ్యులు తమకేమీ చేస్తారని ప్రజలు అపోహపడే ప్రమాదముందని వారు అభిప్రాయ పడుతున్నారు.

# సజావుగా ఇంటర్ పరీక్షలు - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్


పరీక్ష కేంద్రాలను పరి శీలిస్తున్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయని, ఇందుకోసం అన్ని కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న శ్రీ సత్యసాయి ఆర్ట్స్ అండ్ సైన్స్ ఫర్ గర్ల్స్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడం జరుగుతోందన్నారు. పరీక్ష కేంద్రంలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ లేకుండా పర్యవేక్షణ చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ కు సూచించారు. అన్ని కేంద్రాల్లో మెడికల్ క్యాంపు, తాగు నీరు, తదితర ఏర్పాట్లు చేశామని, సిసి కెమెరాల ద్వారా పరీక్షలను పర్యవేక్షణ చేస్తున్నామని ఆర్ఐఓ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు జాప్యం లేకుండా పరిష్కరించాలి - జిల్లా ఎస్పీ పి.జగదీష్



ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 123 పిటీషన్లు స్వీకరించామని జిల్లా ఎస్పీ చెప్పారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జిల్లా ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. పిటీషనర్లు, వీరి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఇస్కాన్ సహకారంతో ఉచిత భోజన సదపాయం చేశారు.అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ సోమవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్జీదా రులకు పోలీసు అధికారులు పా ల్గొని స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజ లు జిల్లా పోలీస్ యంత్రాంగా నికి, ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ పిజి ఆర్ ఎస్ కార్యక్రమంలో ట్రైనీ ఐపి ఎస్ అధికారి అశ్విని మణి దీప్,అనంతపురం మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారా..? లేరా..?


తాసిల్దార్ కార్యాలయం బయట ఉన్న ప్రజలు


ఖాళీగా ఉన్న తహసిల్దార్ వైట్ కుర్చీ

నార్పల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

జిల్లాస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారా..? లేరా...? అని ప్రజలు, రైతులు, విద్యార్థులు తమ సమస్యలు పరిస్కారం కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతు అక్కడ అధికారులు లేక స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నార్పల మండలంలో 12 రెవిన్యూ గ్రామాలు న్నాయి. 2011 సెన్సెస్ ప్రకారం 54,973 మంది జనాభా ఉన్నారు. మండలం మొత్తము17 పంచాయితీలు, 38 గ్రామాలు ఇంత పెద్ద వ్యాపార, వాణిజ్య కేంద్రంగా ఉన్న మండలంలో తహశీల్దార్ లేకపో వడమే కాకుండా డిప్యూటీ తహశీల్దార్ తోపాటు ఆర్ ఐ, ఏఎస్ఓ, లెకవడం శోచనియ్యం. తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తాసిల్దార్ రీ సర్వే తాసిల్దార్ మండల సర్వేయర్ ఏఎస్ఓ, ఆర్ ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, రెగ్యులర్ జూనియర్ అసిస్టెంట్, కంప్యూ టర్ జూనియర్ టైపిస్టు, కంప్యూటర్ ఆపరేటర్, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ అటెండర్ ఇద్దరు, వాచ్మెన్ వంటి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్న అరకొరు పోస్టులకు. మూలిగే నక్కపై తాటి కాయ పడ్డట్టు ఇందులో ఇక్కడున్న తాహశీల్దార్ అరుణకుమారిని దిప్యూటేషన్ పై అహుడాకు బదిలీ చేసారు. బుక్కరాయ సముద్రం మండలం తహశీల్దార్ శ్రీధర్ మూర్తిని నార్పల ఇన్చార్జ్ తాహశీల్దార్ గా కేటాయించారు.

గత కొద్ది రోజులుగా శ్రీధర్ మూర్తి కూడా ఆనారోగ్య సమస్యలపై ఆసుపత్రిలో చేరడంతో ఇక్కడ తహశీల్దార్ పోస్ట్ కూడా ఖాళీ ఏర్పడింది. ఇక్కడ ఉన్న డిప్యూటీ తాహశీల్దార్ ప్రకాష్ రావు కూడా ఆనారోగ్య సమస్యలపై సెలవులో వెళ్ళిపోయారు. దింతో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, ఆర్ ఐ, సివిల్ సప్లయ్ డి టీ, ఏ ఎస్ ఓ సీట్లు ఖాళీగా దర్శమిస్తున్నాయి. జూనియర్ అసిస్టెంట్ కలెక్టర్ ఆఫీస్ విధులపై వెళ్లారు. ఆర్ఐ కూడా సెలవ్ పై వెళ్లారు. అటెండర్ పోస్టు ఖాళీ ఉంది. వాచ్మెన్, లు లేరు విఆర్ఓ లలో బిపప్పర్ బండ్లపల్లి, గూగూడు, దుగుమర్రి ఖాళీగా ఉన్నాయి. చామలూరు విఆర్ఓ కూడా ప్రమోషన్ పై వెళ్లనున్నారు. ఇన్ని ఖాళీలు ఏర్పడ్డ ఈ తహశీల్దార్ కార్యాలయం ప్రజలకు ఏరకమైన సేవలు అందిస్తోందన్న విషయం తేట తెల్లమోతోంది. రౌతును బట్టి గుర్రం అన్న చందంగా అడిగేవారు లేరని ఇక్కడ పనిచేస్తున్న కొందరు వీఆర్వోఓలు, సిబ్బంది సైతం సక్రమంగ విధులకు హాజరు కాక ఇష్టాను సారం వ్యవహరిస్తుడటంతో ప్రజలకు ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నా యి. దింతో కార్యాలయంలో ప్రజల కు అందాల్సిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఈ డబ్ల్యూ ఎస్, ఓబీసీ, సర్టిఫికెట్, మూటేషన్ వంటి చర్యలు ఆగి పోయాయాని మాకేవురు దిక్కని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అసలు జిల్లా స్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారా...? ఉంటే ఈసమస్యలు పట్టవా.. అంటూ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు రెగ్యులర్ తహశీల్దార్ తోపాటు ఇతర అధికారులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు


పరీక్ష కేంద్రాల వద్ద ముమ్మరంగా బందోబస్తులో ఉన్న పోలీసులు

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగేలా ఆయా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎస్పీ పి జగదీశ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనధికార వ్యక్తులు గుమిగూడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకు న్నా రు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బం దిని నియమించి, పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షణ కొనసాగి ంచారు... పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పి.. జగదీష్..జిల్లా ఎస్పీ పి.జగదీష్ అనంతపురంలోని పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ విధానాలను సమీక్షించారు. పరీక్ష కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, ప్రశ్నాపత్రాల భద్రపరిచే విధానం, హాల్ సూపరింటెండెంట్లు మరియు ఇన్విజిలేటర్ల విధులు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్, గుంపులుగా తిరగడం వంటి చర్యలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఆదేశించారు. అలాగే పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు, అనవసరంగా గుంపులు గూడకుండా చర్యలు, ఫోటోకాపీ సెంటర్లు మరియు జిరాక్స్ దుకాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# ఆసిలేషన్ మానిటరింగ్ సిస్టమ్ కోచ్ ప్రారంభం.. డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా


ఆసిలేషన్ మానిటరింగ్ సిస్టమ్ కోచ్‌ను ప్రారంభించిన రైల్వే డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్ రైల్వే ఫిబ్రవరి 23: ప్రభాత వార్త

గుంతకల్ రైల్వే డివిజన్ లో నూతనంగా ఆసిలేషన్ మానిటరింగ్ సిస్టమ్ ప్రత్యేక కోచ్‌ను రైల్వే డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా మరియు ఏడిఆర్ఎం యు సుధాకర్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ కోచ్‌ను 35 లక్షల వ్యయంతో పునరుద్ధరించారు. ఆసిలేషన్ మానిటరింగ్ సిస్టమ్ అనేది రైల్వే వాహనాల కదలికలు, వేగం, నిలువు మరియు పార్శ్వ త్వరణాన్ని గుర్తించడానికి ఉపయోగించే పోర్టబుల్, మైక్రోప్రాసెసర్ ఆధారిత పరికరం. ఇది ప్రయాణంలో ట్రాక్ నాణ్యతను అంచనా వేసి, ప్రమాదకంమైన ప్రదేశాలను గుర్తించడం ద్వారా రైలు భద్రత మరియు ప్రయాణీకుల సౌకర్యాన్ని పెంచుతుంది.ట్రాక్ భద్రత: 160 కిలోమీటర్ల వరకు వేగంతో వెళ్లే రైళ్లలో, పట్టాల నాణ్యతను తనిఖీ చేసి, అసాధారణమైన కదలికలను గుర్తిస్తుంది. ఈ ఆధునిక వ్యవస్థ జిపిఎస్ /జిపిఆర్ఎస్ ద్వారా చెడు ట్రాక్ స్థానాలను గుర్తించి, సంబంధిత సిబ్బందికి మెసేజ్ ద్వారా సమాచారం అందిస్తుంది.భారతీయ రైల్వే లోముఖ్యంగా డీజిల్/ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ కోచ్‌లు మరియు వ్యాగన్‌లలో దీనిని ఉపయోగిస్తారు. రైళ్లు నడుస్తున్న సమయంలో జరిగే కంపనాలను అధ్యయనం చేయడానికి ఉపయోగిస్తారు. పరి మితులు అనుమతించిన పరిమితులను మించితే తగిన సరిదిద్దే చర్యలు తీసుకునేందుకు ఇది సహాయపడుతుంది. ఈ పునరుద్ధ రణతో డివిజన్ ట్రాక్ పరిస్థితులు మరియు ప్రయాణ నాణ్యతను పర్యవేక్షించే సామర్థ్యం మరింత బలపడుతుందన్నారు . దీని ద్వారా భద్రత మరియు నిర్వహణ ప్రణాళిక మెరుగు పడుతుందన్నారు. కోచ్ పునరుద్ధరణ మరియు ప్రారంభంలో పాల్గొన్న మొత్తం బృందం కృషిని అభినందించి వారి సమన్వయంతో చేసిన విజయవంతమైన పనిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ముత వలీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ముతవల్లిల సంఘం నేతలు

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో

రంజాన్ మాసం సందర్భంగా జిల్లా కలెక్టర్‌ని ముత వలీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ నేతృత్వంలో ముస్లిం మత పెద్దలు, ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న నమాజ్ కట్ట (ఈద్గా మస్జిద్) రోడ్డు విస్తరణ, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. ఈ విషయంపై సంబంధించి అధికారులతో చర్చించి తన నిర్ణయాన్ని తెలియజేస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రెహమాన్, అంగడి ఇషాక్, రిటైర్డ్ ఈడి తాజు, పూల భాష, ప్రభుత్వ ఖాజీ జాహిద్ హుస్సేన్, కట్టుబడి బా బాజీ, ఐఎంఎం మహబూబ్ బాషా, డాన్ సాదిక్, హెల్పింగ్ హాండ్స్ షబ్బీర్, షేక్ నూర్ బాబా, షేక్ షాకీర్, ఇమాములు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఉచిత హెల్మెట్ పంపిణీ బ్రోచర్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ జగదీష్


ఉచిత హెల్మెట్ పంపిణీ బ్రోచర్ ను విడుదల చేస్తున్న ఎస్పి జగదీష్

అనంతపురం, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలు జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క జర్నలిస్టు మీద ఉంది అని జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించాలన్నదే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు . అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని ఎస్పీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ప్రచార పోస్టర్ను జిల్లా ఎస్పీ పి జగదీష్ ,వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని వాటిని తగ్గించాలని లక్ష్యంతో నో హెల్మెట్ నో పెట్రోల్ అనే కార్యక్రమాన్ని తీసుకున్నామని ప్రజల నుంచి స్పందన బాగున్నదని అది ఇంకా కొనసాగిస్తామని కొంత పని ఒత్తిడితో కొంత నిదానంగా జరుగుతున్నదని ఎస్పీ జగదీష్ అన్నారు .జిల్లాలో సరాసరి రోజుకి 40 నుంచి 50 మంది హెల్మెట్ లేకుండా ఉండడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని అది లేకుండా చూడాలన్నదే తమ ప్రయత్నమని ఎస్పీ జగదీష్ అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా అనంతపురం జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేక చొరవ చూపి ఒక్కరు హెల్మెట్ ధరించాలి అని ప్రజల్ని చైతన్యవంతులు చేస్తున్న కార్యక్రమానికి వర్కింగ్ జర్నలిస్టుగా మద్దతు ఇవ్వాలనేటువంటి ఉద్దేశంతో మేము కూడా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టు అందరికీ వచ్చేవారం ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.వచ్చేవారం అనంతపురం జిల్లా నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని ,అనంతపురం నగరంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేస్తామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు షాకీర్, వెంకటేష్, రమణారెడ్డి, దాదు నాయక్ జానీ, త్యాగరాజ్ ,వెంకట్ , మురళి, ప్రసాద్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు .

# ఇఫ్తారు విందుకు హాజరైన వైసిపి జిల్లా అధ్యక్షులు


ఇఫ్తారు విందులో పాల్గొన్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

నగరంలో నిర్వహించిన ఇఫ్తారు విందుకు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. పవిత్ర రంజాన్‌మాసంను పురస ్కరించుకుని రెండో రోడ్డులోని బావుద్దీన్ మసీదులో స్థానిక నేతలు ఇఫ్తార్ విందును ఏరా ్పటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరై ముస్లిం నేతలతో కలిసి ఇఫ్తార్ నమాజుకు హాజరయ్యారు. అనంతరం ముస్లిం మైనార్టీలకు పండ్లను అందించి ఉప వాస దీక్షలను విరమింప జేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, వైసిపి సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, కార్పొరేటర్లు ఇషాక్, రహంతుల్లా, వైసిపి నేతలు ఆసిఫ్, అనిల్‌కుమార్ గౌడ్‌లతోపాటు పలువురు మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

# చట్టపరంగా సత్వర న్యాయం చేయండి

## అడిషనల్ ఎస్పీ అంకిత సురాన


ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న అడిషనల్ ఎస్పీ అంకిత సురాన

శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:

పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా అర్జీలు అందించే ప్రజలకు చట్టపరంగా సత్వర న్యాయం చేయాలని జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వచ్చిన అర్జీలపై తక్షణమే విచారణ జరిపి చట్టపరంగా బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల నుండి వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ సమస్యలపై మొత్తం 96 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఐ రెడ్డప్ప, డిటిఆర్బి సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీజేఏసీ జిల్లా కోచైర్మన్‌గా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప


ఏపీజేఏసీ జిల్లా కోచైర్మన్‌గా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఏపీజేఏసీ రాష్ట్ర పిలుపు మేరకు సోమవారం కోటేశ్వరప్పని జిల్లా కో చైర్మన్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరప్ప మాట్లాడుతూ..12వ పిఆర్‌సి చెల్లింపుల కోసం బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని, కనీసం 12వ పిఆర్‌సిపై కనీస ప్రస్తావన చేయకపోవడం పట్ల యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని పేర్కొన్నారు. అలాగే బడ్జెట్ లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించే విధంగా సవరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్యలు పాల్గొన్నారు.